డీఎస్పీ ఇంట్లో బుల్లెట్లు ఎక్కడివి?

కొనసాగుతున్న దర్యాప్తు

సిటీబ్యూరో, మే 14(నమస్తే తెలంగాణ): డీఎస్పీ పార్థసారథి ఇంట్లో లభ్యమైన బుల్లెట్ల వ్యవహారంపై హయత్‌నగర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డీఎస్పీ తన ఇంట్లో వాటిని ఎందుకు దాచిపెట్టాడు అనే విషయంపై స్పష్టత రావాలంటే ఆయనే నోరు విప్పాల్సి ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. సూర్యాపేట డీఎస్పీగా పని చేస్తున్న పార్థసారథి, సూర్యాపేట్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు ఓ దవాఖానకు సంబంధించిన సెటిల్‌మెంట్ విషయంలో రూ.16లక్షలు లంచం డిమాండ్ చేసి ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఇరువురిని ఏసీబీ ఇప్పటికే అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో హయత్‌నగర్‌లోని డీఎస్పీ ఇంట్లో ఏసీబీ మంగళవారం సోదాలు నిర్వహించగా.. వివిధ రకాలైన అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించాయి. వాటితోపాటు అక్రమంగా ఇంట్లో దాచిపెట్టిన 21 లైవ్ రౌండ్లు, 69 ఖాళీ కాట్రిడ్జ్‌లు, కాట్రిడ్జ్‌ల స్టాండ్‌ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఏసీబీ ఇచ్చిన ఫిర్యాదుతో హయత్‌నగర్ పోలీసులు అక్రమ ఆయుధాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాధారణంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గతంలో పనిచేసిన అధికారులు అప్పట్లో బుల్లెట్లను వాడుతూ ఎప్పటికప్పుడు లెక్కలు చెబుతూ ఉండేవారు. ఎవరైనా వాటిని ఇంట్లో పెట్టి మర్చిపోయే వారు సైతం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు భావిస్తున్నారు. అలా కాకుండా వీటితో ఏమి చేయాలనుకున్నారు.. సోదాలలో లభించిన లైవ్‌రౌండ్లు ఎక్కడివి, ఎప్పుడు తీసుకున్నాడు, ఖాళీ కాట్రిడ్జ్‌లపై పోలీసులు భిన్నకోణాలలో ఆరా తీస్తున్నారు. గతంలో పార్థసారథి ఎక్కడెక్కడ పనిచేశాడు, అక్కడ ఏమైనా పాత కేసులున్నాయా? దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా? అనే విషయాలపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. దీంతో హయత్‌నగర్ పోలీసులు పీటీ వారెంట్‌పై తాము అదుపులోకి తీసుకొని పార్థసారథిని విచారించే అవకాశాలున్నాయి.

బెనాటోకాల్ హెర్బల్ పౌడర్ పట్టివేత

సిటీబ్యూరో, మే 14(నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ స్టోన్స్‌కు చికిత్స అందిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్న బెనాటోకాల్ హెర్బల్ పౌడర్ అనే ఆయుర్వేద మందును డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధికారులు సీజ్ చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం, గోదావరిఖనిలో ఈ మందుకు సంబంధించి మార్కెట్‌లో పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో తాము దాడులు చేసి పట్టుకున్నట్లు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
ఫిలింనగర్ శాఖ, నం.A-33, రోడ్ నం.5, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500096, ఇ-మెయిల్: vjjubi@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: 1) శ్రీ గణేష్ బాబు బండ్ల తండ్రి శ్రీ బి.నాగేశ్వర రావు**, నివాసం: 8-1-299/SV/4, ఫేజ్ II, రోడ్ నెం.82, సెనార్ వాలి, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 (రుణగ్రహీత), **2) శ్రీమతి కవిత బండ్ల భర్త శ్రీ గణేష్ బాబు బండ్ల**, నివాసం: 8-1-299/SV/4, ఫేజ్ II, రోడ్ నెం.82, సెనార్ వాలి, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 (సహ-రుణగ్రహీత), **3) శ్రీ వెంకటేశ్వర్లు మువ్వ తండ్రి శ్రీ సుబ్బారావు**, ఇం.నెం.18-23, సాయిబాబా గుడి ఎదురుగా, ఈశ్వర్ కాలనీ, ఫరూక్ నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216 (హామీదారు)వారికి **06-03-2025** తేదీగల **డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **28-02-2025** నాటికి **రూ. 1,33,56,204/- (ఒక కోటి ముప్పై మూడు లక్షల యాభై ఆరు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేట్ వంతున 01-03-2025 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ + చెల్లింపు తేదీవరకు వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 మే, 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్(8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని మరియు సదరు ఆస్తి/లతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 1,33,56,204/- (ఒక కోటి ముప్పై మూడు లక్షల యాభై ఆరు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ + వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో కలిపి సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఫిలింనగర్ శాఖ** చార్జీకు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, షాదనగర్, ఫరూక్‌నగర్, ఈశ్వర్ కాలనీలో 3535 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియాతో 2420 చ.గజాలు విస్తీర్ణం, సర్వేనెం.209లో ఇం.నెం.18-195 కలిగిన, శ్రీ మువ్వ వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావు పేరున, భూమితో సహా నివాస ఇల్లు కలిగిన ఆస్తి యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** రోడ్, **పడమర:** రోడ్, **ఉత్తరం:** ఎన్.సుబ్బారావు ఆస్తి, **దక్షిణం:** ఎన్.నాగేశ్వర్ రావు ఆస్తి.

తేది: 12-05-2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

ఊరెళ్లినట్లు .. పోస్టులు పెట్టొద్దు

- పోస్టులు పెడితే ఇంట్లో లేరనే విషయం తెలుస్తుంది..
- అప్పుడు మీ ఇంటినే దొంగలు టార్గెట్ చేయొచ్చు..
- విహార యాత్రకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి
- ఎక్కడికెళ్లినా.. పోలీసులకు సమాచారం ఇవ్వండి

సిటీబ్యూరో, మే 14 (నమస్తే తెలంగాణ): సాధారణంగా దసరా, సంక్రాంతి వంటి పండుగల సమయంలో ఇండ్లకు తాళాలు వేసి ఊరెళ్లే వారిని లక్ష్యంగా చేసుకొని విరుచుకుపడే దొంగలు వేసవిలోనూ విజృంభిస్తుంటారు. మే నెల వచ్చిందంటే దాదాపు అన్ని స్థాయిల విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తారు. దీంతో చాలా మంది విహార యాత్రలకు వెళ్తుంటారు. మరికొందరు బంధువుల ఇండ్లకు, సొంతూర్లకు పయణమవుతారు. దీనిని ఆసరాగా చేసుకుని దోపిడీ దొంగలు సైతం రెచ్చిపోయే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు.

తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యంగా..

ముఖ్యంగా కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇండ్లపైనే దోపిడీ దొంగలు దృష్టి పెడుతారు. మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో నిర్మానుష్యంగా ఉండటంతో ఈ ప్రాంతాల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని తమ చేతివాటాన్ని చూపే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వీటితో పాటు కొత్తగా ఏర్పడుతున్న కాలనీల్లో దూర దూరంగా ఉండే గృహాలు, ఒంటరిగా ఉండే వృద్ధులు, మహిళలను సైతం లక్ష్యంగా చేసుకుని దొంగలు దోపిడీకి పాల్పడే ప్రమాదం ఉందంటున్నారు పోలీసులు.

తీసుకోవాల్సిన జాగ్రతలు:

- ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి
- ఇంటికి సెన్సార్‌తో కూడిన సెక్యూరిటీ అలారం సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంటి పరిసరాలలో ఎవరైనా అనుమానితులు సంచరిస్తుంటే స్థానిక పోలీసులు/100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి
- ద్విచక్ర వాహనాలను ఇంటి గోడ లోపలనే పార్క్ చేసుకోవాలి
- ఇంటి ప్రధాన ద్వారంతోపాటు చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని, సెల్‌ఫోన్‌లకు అనుసంధానం చేసుకోవడం ఉత్తమం.
- ఇంటి గుమ్మం వద్ద చెత్తతో నిండిన డస్ట్‌బిన్, పాల ప్యాకెట్, న్యూస్ పేపర్‌లు పడి ఉండకుండా జాగ్రత పడాలి. ఇవి ఉండటం వల్ల ఇంట్లో ఎవరూ లేరనే సంకేతాలను దొంగలు గ్రహించే అవకాశం ఉంటుంది.
- ఇంటికి వేసిన తాళం కనిపించకుండా కర్టన్స్‌న/ఇతర విధంగా కవర్ చేయడం ఉత్తమం.
- ఇంటిలోపల, బయట పూర్తిగా చీకటి ఉండకుండా ఇంట్లో కొన్ని, ఇంటి బయట ఒక లైటు వెలిగేలా చూడాలి. ఈ లైట్లు వెలగడం వల్ల బయటి వారికి ఇంట్లో ఎవరైనా ఉన్నట్లు తెలుస్తుంది.
- నమ్మకమైన ఇరుగు, పొరుగు వారికి మీరు బయటకు వెళ్తున్న విషయాన్ని తెలియపర్చి, ఇంటిపై ఒక కన్నేసి ఉంచమని చెప్పాలి
- బీరువా, ఇతర వాటికి సంబంధించిన తాళం చెవిలను షూ రాక్స్, దిండు కింద, కబోర్డ్స్ పైన, డ్రస్సింగ్ టెబుల్ డ్రాలు వంటి ప్రదేశాల్లో పెట్టకూడదు.
- కాలనీలు, అపార్ట్‌మెంట్స్‌లలో నమ్మకమైన వాచ్‌మన్‌ను నియమించాలి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చిపోయే వారి వివరాలను నమోదు చేసేలా ఓ రిజిస్టర్ ఏర్పాటు చేయాలి.
- వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్స్‌లలో ప్రయాణాలకు సంబంధించిన వివరాలను పోస్టు చేయరాదు.

సమాచారం ఇస్తే గస్తీ చేపడుతాం

విహార యాత్రలు, ఊళ్లకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే దొంగల బారి నుంచి తమ విలువైన వస్తువులు, డబ్బును రక్షించుకోవచ్చు. బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇలా ముందస్తు సమాచారం ఇవ్వడం వల్ల స్థానిక పోలీసులు ఆయా ఇండ్లపై ప్రత్యేక దృష్టి పెడుతారు. మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో గస్తీ చేపట్టడం వంటివి చేస్తారు. ఇండ్లకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు వాటిని తమ మొబైల్ ఫోన్లలో ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుంచైనా పర్యవేక్షించవచ్చు. నమ్మకమైన సెక్యూరిటీ గార్డును నియమించుకోవాలి. ముఖ్యంగా బయటకు వెళ్లినా, వెళ్తున్న విషయాలను సోషల్ మీడియాలో పెట్టకపోవడం ఉత్తమమం. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వలన మీరు ఇంట్లో లేరనే విషయం దోపిడీ దొంగలకు సైతం తెలిసిపోయి దొంగతనాలకు పాల్పడే అవకాశాలుంటాయి.

– ఎల్.సి.నాయక్, క్రైమ్ డీసీపీ

సీఎంను కలిసిన మేయర్

గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జీహెచ్‌ఎంసీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించాలని ఈ సందర్భంగా మేయర్ కోరారు. జీహెచ్‌ఎంసీకి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. – సిటీబ్యూరో, మే 14(నమస్తే తెలంగాణ)

టైటర్‌పై ప్రమాదం.. ఒకరి మృతి

శంషాబాద్ రూరల్, మే 14: టైటర్‌రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు తెలిపిన ప్రకారం.. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి గ్రామానికి చెందిన కల్వ అంజయ్య(45) గత 15 ఏండ్లుగా రిలయన్స్ వెజిటేబుల్ మార్కెట్ కండ్లకోయలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. గత 15 రోజుల కిందట మామిడిపల్లిలోని రిలయన్స్ స్టోర్‌కు బదిలీపై వచ్చాడు. అయితే ఈ నెల 13వ తేదీన రాత్రి కండ్లకోయ నుంచి డీసీఎం వ్యాన్‌లో కూరగాయలు తీసుకొని శంషాబాద్ వైపు టైటర్‌రింగ్ రోడ్డుపై వస్తుండగా.. నిజామాబాద్‌కు చెందిన డీసీఎం డ్రైవర్ రాజు అతివేగంగా నడుపుతూ శంషాబాద్ సమీపంలోకి రాగానే ముందుగా వెళ్తున్న మరో డీసీఎంను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎడమ వైపు కూర్చున్న అంజయ్య డీసీఎంలో ఇరుక్కుపోయి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసి ఉస్మానియా దవాఖానకు తరలించారు.

పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు..

ఉప్పల్, మే 14: నిర్మాణ దశలో ఉన్న కుల భవన పిల్లర్ గుంతలో పడి ఇద్దరు బాలురు మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం... జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వెంకటేశ్- సుజాత దంపతులు ఉప్పల్‌లోని కురుమనగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి కుమారులు మణికంఠ(15), అర్జున్(8) ఉన్నారు. తల్లిదండ్రులు పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా.. కుమారులు కనిపించలేదు. దీంతో వారి కోసం చాలాచోట్ల వెతికారు. అయినా ఇద్దరూ కనిపించకపోవడంతో మంగళవారం ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కుల సంఘం భవనం పిల్లర్ గుంతలో పడి ఉండటం గమనించిన స్థానికులు బుధవారం పోలీసులకు సమాచారం అందించారు. ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వరరావు, ఎస్ఐ చిరంజీవి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో మృతదేహాలను బయటికి తీశారు. ఆ మృతదేహాలు మణికంఠ, అర్జున్‌గా గుర్తించారు. తల్లిదండ్రులు పని కోసం వెళ్లిన సమయంలో వీరు ఈతకు కోసం గుంతలోకి దిగినట్లు తెలుస్తున్నది. పిల్లలు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మ్యాన్‌హోల్‌లో వ్యక్తి మృతదేహం లభ్యం

బేగంపేట్, మే 14: సికింద్రాబాద్ మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మహంకాళి పోలీసులు తెలిపిన ప్రకారం.. సికింద్రాబాద్ గ్రాండ్ మినర్వా హోటల్ వద్దనున్న మ్యాన్‌హోల్‌లో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రాండ్ మినర్వా హోటల్‌కు సంబంధించిన మ్యాన్‌హోల్ నుంచి దుర్వాసన వస్తుండటంతో జీహెచ్‌ఎంసీ సిబ్బంది బుధవారం మ్యాన్‌హోల్‌పై కప్పు తొలగించారు. ఆ మ్యాన్‌హోల్‌లో పూర్తిగా కుళ్లిపోయిన వ్యక్తి మృతిదేహం కనిపించింది. దీంతో జీహెచ్‌ఎంసీ సిబ్బంది మహంకాళి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పడిపోయిన వ్యక్తి యాచకుడు అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలాపూర్‌లో దారుణం..

అనుమానంతో భార్యను చంపిన భర్త

నజియా బేగం(ఫైల్)

బడంగ్‌పేట్, మే 14: భార్య అక్రమ సంబంధం పెట్టుకున్నదన్న అనుమానంతో భర్త భార్యను హత్య చేసిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపిన ప్రకారం... జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట గ్రీన్ రిచ్ కాలనీలో జాకీర్, భార్య నజియా బేగం(30), ముగ్గురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. వీరికి 12 ఏండ్ల కిందట వివాహమైంది. జాకీర్‌కు ఇద్దరు భార్యలు కాగా, రెండో భార్యతో కలిసి గోల్కొండలో ఉంటున్నాడు. జాకీర్ మొదటి భార్య నజియా బేగం ఈవెంట్‌లో పని చేస్తున్నది. దీంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. నెల రోజుల కిందట జాకీర్, నజియా బేగం పిల్లలను కొత్తపేట సమీపంలోని గ్రీన్‌సిటీలో సిరాజ్ అనే మధ్యవర్తి సాయంతో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. అక్కడికి వచ్చినప్పటి నుంచి భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవి. బుధవారం ఉదయం జాకీర్ అత్త రూబీనాకు ఫోన్ చేసి పిల్లలను తీసుకొని పోతున్నట్లు తెలిపాడు. అనుమానం వచ్చిన ఆమె తన కూతురు నాజీయా బేగంకు ఫోన్ చేయగా.. ఎత్తకపోవడంతో నేరుగా కొత్తపేటలోని గ్రీన్ సిటీ కాలనీకి వచ్చింది. రక్తం మడుగులో ఉన్న కూతుర్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. నజియా బేగం మృతదేహంపై తీవ్రమైన గాయాలు ఉన్నట్లు పోలీసుల వివరించారు. నా కూతురిని భర్తే హత్య చేసినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆమె మృతదేహంపై ఉన్న గాయాలను పరిశీలించి హత్యగా కేసు నమోదు దర్యాప్తు మొదలుపెట్టామని తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

వివాహ వేడుకలో హిజ్రాల హల్‌చల్

వెంగళరావునగర్, మే 14 : వివాహ వేడుకల్లో డబ్బుల కోసం హిజ్రాలు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ అమర్ పాయింట్‌లైన్‌లో ఓ వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇంటి ముందు పెండ్లి పందిరి చూసి బోరబండకు చెందిన హిజ్రాలు హీనా(21), రిషిక(19) ఇంట్లోకి వెళ్లారు. కాబోయే పెండ్లి కూతురికి బొట్టుపెట్టి ఇంటి బయట ఓ గుర్తుపెట్టి మళ్లీ తాము రేపు వస్తాం.. రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం అక్కడికి చేరుకుని రూ.30వేలు డిమాండ్ చేశారు. రూ.3వేలు ఇస్తామని చెప్పినా వినకుండా గొడవకు దిగి అసభ్యకర చేష్టలకు పాల్పడటంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు ఘటనా స్థలానికి చేరుకుని హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

రూ.10కోట్ల విలువగల నగలతో

బంగారం షాపు యజమాని పరార్

ప్రగతినగర్‌లో ఘటన.. ఆందోళనలో బాధితులు

ప్రగతినగర్‌లోని చేతన్ జ్యువెలర్స్ దుకాణం

దుండిగల్, మే 14: ఓ బంగారం దుకాణం యజమాని ఘరానా మోసానికి పాల్పడిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లో చేతన్ జ్యువెలరీ పేరుతో గత 15 ఏండ్ల నుంచి నితీశ్ జైన్ అనే వ్యక్తి బంగారం దుకాణం నిర్వహిస్తున్నాడు. ప్రగతినగర్‌తోపాటు కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో చేతన్ జ్యువెలరీ పేరుతో మరో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఎన్నో ఏండ్లుగా జ్యువెలరీ వ్యాపారం చేస్తూ ఆకర్షణీయమైన స్కీములతో ప్రజల వద్ద పెద్ద మొత్తంలోనే వసూలు చేసినట్లు తెలుస్తున్నది. అదే సమయంలో నగలు కుదువబెట్టుకుని వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడు. ఈ క్రమంలో చేతన్ జ్యువెలరీ యజమాని నితీశ్ జైన్ గత వారం రోజుల నుంచి షాప్ మూసివేసి సుమారు రూ.10కోట్ల విలువ గల బంగారు నగలతోపాటు స్కీముల పేరుతో వసూలు చేసిన నగదుతో పరారైనట్లు సమాచారం. దీంతో దుకాణంలో నగలు తాకట్టు పెట్టిన ప్రజలు ప్రతిరోజూ జ్యువెలరీ దుకాణం ఓపెన్ చేస్తాడేమోనని వచ్చి పోతూ అతడికి ఫోన్ చేస్తుండేవారు. ఎంత చేసినా స్పందించకపోవడంతో కష్టమర్లు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇదే విషయంపై బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌ను వివరణ కోరగా.. చేతన్ జ్యువెలరీ దుకాణంపై పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు. ఎవరైనా బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

మెహిదీపట్నం, మే 14: విదేశాలకు వెళ్లాలనుకుంటున్న వారికి వివిధ యూనివర్సిటీలకు చెందిన నకిలీ సర్టిఫికెట్లను విక్రయిస్తున్న ఇద్దరిని దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో, మాసబ్ ట్యాంక్ పోలీసులు బుధవారం పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి 36 నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం... తలాబ్ కట్ట అమన్‌నగర్‌కు చెందిన సయ్యద్ ఇమ్రాన్ అలియాస్ ప్రొఫెసర్ అలియాస్ జాకీర్(40), మాసబ్ ట్యాంక్ సయ్యద్‌నగర్ ఫస్ట్ లాన్సర్‌కు చెందిన మహ్మద్ ఖాదర్ అలియాస్ జునైద్(27)లు విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఉన్నత విద్యకు సంబంధించిన సర్టిఫికెట్లను తయారు చేసి విక్రయిస్తున్నారు. బుధవారం మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో జునైద్‌ను పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతడిని విచారించగా.. జాకీర్ గురించి చెప్పాడు. దీంతో పోలీసులు జాకీర్‌ను కూడా పట్టుకున్నారు. నకిలీ సర్టిఫికెట్లు అవసరమైన వారి ఆధార్ కార్డులను తీసుకొని ఢిల్లీలో ఉన్న రోషన్‌కు జాకీర్ పంపుతాడు. రోషన్ సర్టిఫికెట్లను తయారు చేసి తిరిగి జాకీర్‌కు పంపుతాడు. ఇక్కడ జాకీర్ ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.80వేలకు విక్రయిస్తున్నాడు. బుధవారం వీరి నుంచి 36 నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

వెంగళరావునగర్, మే 14: ఓ ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ ట్రాఫిక్ కానిస్టేబుల్ సాయికుమార్(35) నివాసం ఉంటున్నాడు. సాయికుమార్ భార్య కాన్పు కోసం పుట్టింటికి వెళ్లగా.. వారం రోజుల కిందట పాప పుట్టింది. మంగళవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకున్నాడు. గమనించిన తల్లి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు కాపాడి దవాఖానకు తరలించారు. సాయికుమార్ పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

అదనపు కట్నం వేధింపులు.. వివాహిత ఆత్మహత్య

హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు

జాస్మిన్ (ఫైల్)

మన్సురాబాద్, మే 14: అదనపు కట్నం తేవాలంటూ అత్తవారి ఇంటి నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేని ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. అదనపు కట్నం కోసం అత్తింటివారే చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతురాలి తండ్రి కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా, నాయుడుపేట, కేబీఆర్ నగర్‌కు చెందిన కట్ట వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. నాలుగేండ్ల కిందట తన కూతురు జాస్మిన్(28)ను పెండెం రాజశేఖర్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశాడు. ప్రస్తుతం పెండెం రాజశేఖర్ తన భార్య జాస్మిన్‌తోపాటు కుటుంబ సభ్యులతో కలిసి ఎల్బీనగర్ శివపురికాలనీలో నివాసం ఉం